ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 22.04.2024 సమయం: 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో కొద్దిసేపటి క్రితం జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మ పురస్కారాలను ప్రదానం చేశారు.
2. ప్రతిపక్ష కూటమి - బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని ప్రధానమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్రమోది ఆరోపించారు.
3. రక్షణ శాఖా మంత్రి, BJP సీనియర్ నేత రాజ్ నాథ్ సింగ్ ఈరోజు సియాచిన్ ను సందర్శించి, అక్కడి భద్రతా పరిస్థితిని సమీక్షించారు.
4. రాగల ఐదు రోజుల్లో భారతదేశం తూర్పు భాగంలో వేడి గాలులు కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

MORN.PREZ PADMA AWARDS

ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో కొద్దిసేపటి క్రితం జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మ పురస్కారాలను ప్రదానం చేశారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు, భారత నాట్య కళాకారిణి డాక్టర్ పద్మ సుబ్రహ్మణ్యంకు రాష్ట్రపతి పద్మ విభూషణ్ పురస్కారాలు ప్రదానం చేశారు. బిందెశ్వర్ పాఠక్ కి పద్మ విభూషణ్ పురస్కారాన్ని మరణానంతరం అందజేశారు. నటుడు మిథున్ చక్రవర్తి, గాయని ఉష ఉతుప్ లకు పద్మభూషణ్ పురస్కారాలు అందజేశారు. కాగా, పద్మభూషణ్ గ్రహీతల్లో ప్రముఖ సంఘ సేవకుడు, దాత డాక్టర్ సీతారాం జిందాల్, గుండె జబ్బులు డాక్టర్ తేజస్ మదుసూధన్ పటేల్, ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నర్ రామ్ నాయక్, తదితరులు కూడా ఉన్నారు.

NSD

EVE. PM-ALIGARH RALLY

ప్రతిపక్ష కూటమి బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని ప్రధానమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్రమోది ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ లోని అలీగడ్ లో ఈరోజు జరిగిన ఒక ఎన్నికల ర్యాలీని ఉద్దేశించి ప్రసంగిస్తూ మోది – పేదరికాన్ని, అవినీతిని, బంధుప్రీతిని దేశం నుంచి తరిమివేయవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ వంటి పార్టీలు నిరంతరం బుజ్జగింపు రాజకీయాలకే పాల్పడ్డాయి తప్ప, దేశంలోని మైనార్టీ వర్గాల రాజకీయ, సామాజిక, ఆర్థికాభివృద్ధికి చేసిందేమీ లేదని విమర్శించారు. దేశంలో పరిశ్రమలను బలోపేతం చేసే దిశగా బిజెపి కృషి చేస్తోందని మోది చెప్పారు. అలాగే దేశాభివృద్ధికి ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలీగడ్ లోక్ సభ స్థానానికి బిజెపి తమ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ సతీష్

గౌతమ్ కు టిక్కెట్ ఇవ్వగా, సమాజ్ వాదీ పార్టీ చౌదరి బిజేంద్రసింగ్ ను బహుజన్ సమాజ్ వాదీ పార్టీ తమ అభ్యర్ధిగా, హితేంద్ర కుమార్ ను పోటీకి నిలబెట్టింది. లోక్ సభ ఎన్నికల రెండవ దశలో భాగంగా శుక్రవారం నాడు ఉత్తరప్రదేశ్ లోని అలీగడ్ లోక్ సభ స్థానానికి మరో ఏడు స్థానాలకు పోలింగ్ జరగనుంది.

ఎన్.ఎస్.డి.

GUJARAT SURAT SEAT

గుజరాత్ లో భారతీయ జనతా పార్టీ సూరత్ లోక్ సభ స్థానాన్ని ఎటువంటి పోటీ లేకుండా గెలుచుకుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఈరోజు తుది గడువు కావడంతో, సూరత్ స్థానంలో బిజెపి అభ్యర్థి ముకేష్ దలాల్ కు వ్యతిరేకంగా పోటీకి నిలిచిన ప్రత్యర్థులందరూ తమ నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో బిజెపి అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు. సూరత్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి సౌరభ్ పార్ధి - ముకేష్ దలాల్ ఎన్నికను ఈరోజు అధికారికంగా ప్రకటించారు. ముకేష్ దలాల్ కు వ్యతిరేకంగా పోటీకి నిలిచిన బి.ఎస్.పి అభ్యర్థి ప్యారేలాల్ భారతి, ఇతర ఇండిపెండెంట్లతో సహా మొత్తం ఎనిమిది మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని ఆకాశవాణి ప్రతినిధి తెలియజేశారు. నామినేషన్ పత్రాల్లో నకిలీ సంతకాలు ఉన్నాయన్న ఆరోపణలపై నిన్న కాంగ్రెస్ అభ్యర్థి నీలేష్ కుంభాని నామినేషన్ ను తిరస్కరించారు. ఇదిలా ఉండగా, సూరత్ లో తమ నాయకుణ్ణి ఎన్నుకోవాలనుకున్న ప్రజల ఓటు హక్కును భారతీయ జనతా పార్టీ కాలరాసిందని కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు విమర్శించాయి.

ఎన్.ఎస్.డి.

RAJNATH-SIACHEN

రక్షణ మంత్రి రాజ్ నాధ్ సింగ్ ఈరోజు సియాచిన్ ను సందర్శించి, అక్కడి భద్రతా పరిస్థితిని సమీక్షించారు. తీవ్రమైన ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పని చేస్తున్న సైనికులతో సంభాషించారు. అనంతరం సైనికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాజ్ నాధ్ సింగ్ – మాతృ భూమి రక్షణ కోసం అంకితభావంతో ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పని చేస్తున్న సైనికుల సేవలను ఆయన కొనియాడారు. దేశ సరిహద్దుల్లో సైనిక సిబ్బంది చేస్తున్న త్యాగాల వల్ల ప్రతి పౌరుడు సురక్షితంగా వుండగలుగుతున్నారని, సైనిక సేవలను ఎన్నటికీ మరువలేమని అన్నారు. భవిత్యత్ తరాలకు వారి సేవలు స్పూర్తిదాయకంగా నిలుస్తాయని కూడా అన్నారు. అనంతరం రక్షణ మంత్రి సియాచిన్ యుద్ధ స్మారకం వద్ద పుష్పగుచ్ఛం వుంచి, నివాళులర్పించారు. సైనిక సిబ్బంది ప్రధానాధికారి జనరల్ మనోజ్ పాండే, ఇతర సైనిక ఉన్నతాధికారులు మంత్రి వెంట వున్నారు.

ఎన్.ఎస్.డి.

కిరణ్ రిజిజు

కేంద్ర న్యాయ, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కిరణ్ రిజిజు మహబూబాబాద్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి - ప్రొఫెసర్ సీతారాం నాయక్ తరఫున ఎన్నికల ప్రచారం చేశారు. మహబూబాబాద్ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయం లో బీజేపీ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ నామినేషన్ ను దాఖలు చేశారు. అనంతరం జరిగిన రోడ్ షో లో కిరణ్ రిజిజు - ప్రొఫెసర్ సీతారామ్ నాయక్ తో కలిసి పాల్గొన్నారు.

పిటిసి మహబూబాబాద్

BJP- KARNATAKA

కర్ణాటకలోని హుబ్బాలి ప్రాంతంలో జరిగిన విద్యార్థి హత్య విషయంలో ఈరోజు బిజెపి, కాంగ్రెస్ పై విరుచుకుపడింది. బిజెపి పార్టీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా న్యాఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... మృతురాలి తండ్రి కాంగ్రెస్ కార్పొరేటర్ అని, అతనికి కర్ణాటక ప్రభుత్వంపై నమ్మకం లేదన్నారని తెలిపారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. కొన్ని రోజుల క్రితం హుబ్బాలిలోని కాలేజ్ క్యంపస్ లో 23 ఏళ్ల ఎమ్.సి.ఏ విద్యార్థిని - తన మాజీ క్లాస్ మేట్ కత్తితో పొడిచి చంపిన విషయం తెలిసిందే.

ఎన్.ఎస్.డి.

KAVITHA

ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో కేంద్ర నేర పరిశోధన బ్యూరో - సిబిఐ బి.ఆర్.ఎస్ ఎమ్.ఎల్.సి కె.కవితపై దాఖలు చేసిన కేసుకు సంబంధించి బెయిల్ పిటీషన్ పై రౌస్ ఎవెన్యూ కోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. వచ్చే నెల 2వ తేదీన తీర్పు వెలువరిస్తుంది. ఈకేసులో కీలకమైన  నిందితురాలు కవితకు బెయిల్ మంజూరు చేస్తే ఆమెపై ప్రస్తుతం నడుస్తున్న దర్యాప్తుకు విఘాతం కలగవచ్చునని సి.బి.ఐ తరఫు ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు విన్నవించారు.  ఈ కేసు వాదోపవాదాలు ముగిశాక, ధర్మాసనం తమ తీర్పును వచ్చే నెల 2వ తేదీకి వాయిదా వేసింది. కవిత ప్రస్తుతం ఢిల్లీలోని తీహార్ జైల్లో జ్యుడిషియల్ కస్టడీలో వున్నారు.

DESK

IMD - HEAT WAVE

రానున్న ఐదు రోజుల్లో తూర్పు భారతదేశంలో వేడి గాలులు కొనసాగుతాయని, బుధవారం నుంచి ఈ ప్రాంతాలలోని ఇతర భాగాలకు కూడా గాలులు విస్తరిస్తాయని భారత వాతావరణ శాఖ సూచించింది. గంగానది తీరంలోని పశ్చిమ బెంగాల్ ప్రాంతంలో అక్కడక్కడ వేడి గాలుల నుండి తీవ్రమైన వేడిగాలులు పరిస్థితులు వ్యాప్తి చెందుతాయి. కర్ణాటక, ఒడిషా, తూర్పు పశ్చిమ ఉత్తరప్రదేశ్, బీహార్, జార్కండ్ రాష్ట్రాలలోని పలు ప్రాంతాలలో వేడి గాలి పరిస్థితులు ఉంటాయని ఆ శాఖ అంచనా వేసింది. ఒడిశా, రాయలసీమ, గంగానది తీరంలోని పశ్చిమ బెంగాల్, జార్కండ్, విదర్భ, ఛత్తీష్ గడ్, నైరుతి మధ్యప్రదేశ్, తెలంగాణ, కోస్తాంధ్ర ప్రాంతాలలోని అధిక భాగాలలో 42 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ తో కూడిన అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మరోవైపు, ఈశాన్య భారతదేశంలో రానున్న రెండు రోజులపాటు అధిక వర్షపాతం నమోదు కాగలవని సూచించింది. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

ఎన్.ఎస్.డి.

REV ECI - HEATWAVE

లోక్ సభ ఎన్నికల ప్రతీ దశకు ముందు వేడిగాలులు పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఎన్నికల కమిషన్ ఒక టాస్క్ ఫోర్స్ ని ఏర్పాటు చేసింది. ఈ టాస్క్ ఫోర్స్ లో ఎన్నికల కమిషన్, భారతవాతావరణ శాఖ, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, ఆరోగ్య శాఖకు చెందిన అధికారులు ఉంటారు.

ఎన్.ఎస్.డి.

**EVE. PM-ALIGARH RALLY**

Prime Minister and senior BJP leader Narendra Modi today attacked the opposition alliance alleging that they are involved in nepotism and doing politics of appeasement. While addressing an election rally in Aligarh, Uttar Pradesh, Mr Modi said, it is high time to eliminate poverty, root out corruption and nepotism in the country. He alleged that the parties like Congress and Samajwadi Party have always done appeasement politics and did nothing for the political, social, and economic upliftment of the minorities in the country. He asserted that BJP is working towards strengthening all kinds of industries in the country and urged citizens to prioritize voting for the nation's betterment.

In Aligarh Lok Sabha Constituency, the BJP has given ticket to its sitting MP Satish Gautam while Samajwadi Party has fielded Chaudhary Bijendra Singh and from Bahujan Samaj Party's side Hitendra Kumar is trying his political fate.

In Uttar Pradesh, Aligarh Lok Sabha seat along with seven others will go to poll on Friday in the second phase of ongoing Lok Sabha elections.

**GUJARAT SURAT SEAT**

In Gujarat, the Bharatiya Janata Party (BJP) has won the Surat Loksabha seat unopposed today. On the last day of the withdrawal of nominations, BJP candidate for the Surat seat, Mukesh Dalal, was declared winner as all his opponents withdrew from the election fray today. Surat District Collector and Returning Officer Saurabh Pardhi made the official announcement today.

Our correspondent reports that as many as eight candidates including BSP candidate Pyarelal Bharati and other independent candidates withdrew their nominations today. The nomination of Congress Candidate Nilesh Kumbhani was rejected yesterday over the proposers' fake signatures.

Meanwhile, the opposition Congress and Aam Aadmi Party have criticised the Bharatiya Janata Party for taking away people's right to vote and choose their leader in Surat.

**RAJNATH-SIACHEN**

Defence Minister Rajnath Singh today visited the world's highest battlefield, Siachen, to carry out a first-hand assessment of the security situation. He interacted with the soldiers deployed in the extreme weather and tough terrain conditions.

Addressing the soldiers, Mr. Singh lauded their contributions for protecting the motherland with valour and determination in extreme conditions. He said, nation will remain forever indebted to the Armed Forces personnel, as due to their sacrifices, every citizen feels safe. He said, their contributions will forever be an inspiration for future generations.

Terming Siachen a symbol of India's sovereignty and determination, THE Defence Minister said, Siachen is the capital of courage, grit and determination. He also

remembered the success of Operation Meghdoot terming it a golden chapter of the country's military history. He said, success of Operation Meghdoot is a matter of pride for all. Operation Meghdoot was launched by the Indian Army in Siachen on 13th April in 1984.

According to the official statement of the Defence Ministry, Mr. Singh also laid a wreath at the Siachen War Memorial. He was accompanied by Chief of the Army Staff General Manoj Pande and senior Army officials. The Defence Minister was given a detailed brief on the operational readiness in the Siachen Glacier and the prevalent security situation.

**BJP- KARNATAKA**

BJP today slammed Congress over murder of a girl in Hubbali area in Karnataka. Talking to media in New Delhi, party spokesperson Gaurav Bhatia said, the deceased's father is a Congress Corporator and he is saying that he does not trust the Karnataka government. He accused the state government of doing appeasement politics as the accused is from a particular community. Mr Bhatia also attacked State Chief Minister Siddaramaiah over the issue.

A 23 year old MCA student was stabbed to death by her former classmate in the campus of a College in Hubballi a few days back.

**KAVITHA:** The Rouse Avenue Court in New Delhi today reserved its order on bail application filed by BRS MLC K Kavitha in a case booked by Central Bureau of Investigation (CBI) in Delhi Government liquor scam. The court will pronounce ruling on 2nd of next month. In its arguments, the CBI public prosecutor requested court not to grant bail to Kavitha as she might influence the ongoing investigation and moreover Kavitha was a key person in liquor scam. As the arguments on bail application of Kavitha was concluded, the court reserved its order to 2nd of next month. Presently, Kavitha is lodged in Tihar jail in New Delhi.---DESK/8

**IMD - HEAT WAVE**

India Meteorological Department (IMD) has forecast that heat wave spell is likely to continue over East India during next five days and expand to more parts of the region from Wednesday. Heat wave to severe heat wave conditions are likely to prevail in isolated pockets over Gangetic West Bengal. IMD has predicted heat wave conditions in isolated pockets over interior Karnataka, Odisha, East Uttar Pradesh, West Uttar Pradesh, Bihar and Jharkhand. The maximum temperatures were in the range of 42 to 45 degree celsius over most parts of Odisha, Rayalaseema, Gangetic West Bengal, Jharkhand, Vidarbha, Chhattisgarh, southwest Madhya Pradesh, Telangana and Coastal Andhra Pradesh.

On the other hand, the weather office has forecast heavy rainfall over Northeast

India during the next two days. Light to moderate rainfall is likely over Arunachal Pradesh, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura.

**REV ECI - HEATWAVE**

Election Commission has constituted a task force to monitor heat wave conditions before every phase of the Lok Sabha polls. The task force comprises of officials from Election Commission, IMD, National Disaster Management Authority and Ministry of Health. They will review the impact of heat wave and humidity, five days before each polling phase for any concerning developments and mitigatory measures. The Commission will also hold a separate review with State Chief Electoral Officers to ensure adequate arrangements at polling stations including shamiyana, drinking water, fans, and other assured minimum facilities.

The Director General of IMD has informed Election Commission that there is no major concern with regard to heat wave for the second phase of the General Elections scheduled on 26th of this month. The weather forecast is normal for the 13 States and UTs going for polls in this Phase.

In view of reports of above normal temperatures and heat waves in certain parts of the country, the Commission today held a meeting with concerned agencies to understand the developing weather situation and discuss measures to mitigate any risk due to hot weather conditions. The meeting was chaired by Chief Election Commissioner Rajiv Kumar along with Election Commissioners Gyanesh Kumar and Sukhbir Singh Sandhu.